# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర ప్రగతి

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- మంత్రి సమక్షంలో గులాబీ పార్టీలో కాంగ్రెస్ నాయకుల చేరిక



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్, అక్టోబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఏర్గట్లకు చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, ఎల్కటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, భీమ్‌గల్ పట్టణానికి చెందిన బీజేపీ యువకులు గురువారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి వేముల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.

### మంత్రి వేములకు మానాల ముదిరాజ్‌ల ఏకగ్రీవ మద్దతు

కమ్మర్‌పల్లి, అక్టోబర్ 5: రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాల వెల్లువ కొనసాగుతున్నది. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రతిరోజూ పలు సంఘాల సభ్యులు, ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేసున్నారు. బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మానాల గ్రామ ముదిరాజ్ సంఘానికి చెందిన 80 కుటుంబాలు మంత్రి వేములకు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ఈ తీర్మానాన్ని గురువారం మానాలలో పర్యటన సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి సంఘ సభ్యులు అందజేశారు. మరోసారి మిమ్మల్ని గెలిపించుకుంటామని, మానాల అభివృద్ధిని కొనసాగించుకుంటామని మంత్రికి తెలిపారు. మద్దతు ప్రకటించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# కామారెడ్డికి రేపు మంత్రి కేటీఆర్

- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్న రామన్న
- ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్

కామారెడ్డి,అక్టోబర్ 5 : కామారెడ్డి జిల్లా కేంద్రానికి ఈ నెల 7వ తేదీన ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారు. స్థానిక కళాశాల మైదానంలో నిర్వహించనున్న నియోజకవర్గంలోని కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేయనున్నారు. కేటీఆర్ రాక నేపథ్యంలో ఏర్పాట్లను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గురువారం పరిశీలించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ప్రభుత్వ విప్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, బీఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, మాచారెడ్డి జడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి, కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మామిండ్ల అంజయ్య, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లా ఓటర్లు..

# 6,61,163

కామారెడ్డి, అక్టోబర్ 5 : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 6 లక్షల 61 వేల 163 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా మహిళలు, పురుషులు,ఇతర ఓటర్ల వివరాలను వెల్లడించారు. జిల్లాలో మహిళలు 3,40,022 మంది ఉండగా ,పురుషులు 3,21,104 మంది ఉన్నారని తెలిపారు. ఇతరులు 37 మంది,ఎన్ఆర్ఐలు 17 మంది ఉన్నారని పేర్కొన్నారు. కామారెడ్డి పోలింగ్ కేంద్రాలో పరిధిలో ఏడుగురు ఎన్ఆర్ఐలు, ఎల్లారెడ్డి లో ఇతరులు ముగ్గురు, ఆరుగురు ఎన్ఆర్ఐలు, జుక్కల్‌లో నలుగురు ఎన్ఆర్ఐలు ఉన్నారని తెలిపారు.

### నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్‌స్టేషన్లు | పురుషులు | స్త్రీలు | ట్రాన్స్‌జెండర్‌లు | మొత్తం |
|---|---|---|---|---|---|
| కామారెడ్డి | 266 | 1,18,718 | 1,27,080 | 24 | 2,45,822 |
| ఎల్లారెడ్డి | 270 | 1,04,768 | 1,12,673 | 03 | 2,17,444 |
| జుక్కల్ | 255 | 97,618 | 1,00,269 | 10 | 1,97,897 |

# హరీశ్‌రావు సభను విజయవంతం చేయాలి

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపు



సభాస్థలిని పరిశీలిస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ధర్పల్లి, అక్టోబర్ 5 : మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత నేడు (శుక్రవారం) రానున్నారని, ఈ సందర్భంగా నిర్వహించే సభను విజయవంతం చేయాలని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆయన గురువారం పర్యటించి సభకు సంబంధించిన ఏర్పాట్లు, హెలీప్యాడ్ స్థలం, వంద పడకల దవాఖానను నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధర్పల్లిలో ఏర్పాటు చేస్తే చాలా మందికి వైద్యసేవలందుతాయన్న ఉద్దేశంతో రూ. 33.15 కోట్లతో వంద పడకల దవాఖాన నిర్మాణం, పరికరాలను సమకూర్చుతామని తెలిపారు. దీంతోపాటు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు, వాడి గ్రామ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, డీఎంహెచ్‌వో సుదర్శనం, ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్‌రాజ్, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, మాజీ చైర్మన్ జియర్ కిశోర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మాజీ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, నాయకులు సురేందర్‌గౌడ్, నజీర్, రంజిత్, పోతరాజు, దాసు, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్ ఉన్నారు.

# దడ్గిలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే షిండే

నిజాంసాగర్, అక్టోబర్ 5: బిచ్కుంద మండల కేంద్రంలో వంద పడకల దవాఖాన ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం రానున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని దడ్గి గ్రామ శివారులో కొనసాగుతున్న హెలీప్యాడ్ పనులను గురువారం సాయంత్రం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 9:30 గంటలకు మంత్రి హరీశ్‌రావు హెలికాప్టర్ ద్వారా రానున్నారని తెలిపారు. హెలీప్యాడ్ నుంచి బిచ్కుంద వరకు బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం పలుకుతామన్నారు. పది గంటలకు వంద పడకల దవాఖాన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం బండయప్ప ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తారని చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ అశోక్‌పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రావ్‌దేశాయ్, నాగ్‌నాథ్ పటేల్, బస్వరాజ్‌పటేల్ తదితరులుఉన్నారు.

## గాంధారి సబ్ స్టేషన్ తనిఖీ..

గాంధారి, అక్టోబర్ 5: గాంధారి సబ్ స్టేషన్‌ను ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా 24 గంటలపాటు అందించాలన్నారు. వినియోగదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ బిల్లులు పెండింగ్ లేకుండా వసూలు చేయాలన్నారు. ఆయన వెంట ఎస్ఈ రమేశ్ బాబు, ఎలారెడ్డి డీఈ గణేశ్ తదితరులు ఉన్నారు.



గాంధారిలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు

# నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తాం..

### ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు



హెడ్‌స్లూయిస్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంలో కొనసాగుతున్న పనులను పరిశీలిస్తున్న సీఎండీ ప్రభాకర్‌రావు

నిజాంసాగర్, అక్టోబర్ 5: రాష్ట్రంలో ఎంత డిమాండ్ ఉన్నా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు అన్నారు. నిజాంసాగర్ మండలంలోని హెడ్‌స్లూయిస్ విద్యుత్ ఉప కేంద్రంలో కొనసాగుతున్న నూతన టర్బాయిన్ల బిగింపు పనులను గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇక్కడ రెండు టర్బాయిన్లను రూ.12 కోట్ల నిధులతో కొత్త టెక్నాలజీ ద్వారా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మూడో టర్బయిన్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తలసరి విద్యుత్ వినియోగం రాష్ట్రంలో 2140 యూనిట్లు కాగా.. దేశంలో 1255 యూనిట్లుగా ఉందన్నారు. ఆయనవెంట ట్రాన్స్‌కో, జెన్‌కో రాష్ట్ర స్థాయి అధికారులతోపాటు జెన్‌కో ఏడీ శ్రీకాంత్, ట్రాన్స్‌కో ఏడీ రామకృష్ణ, డీఈ కామేశ్వర్ తదితరులు ఉన్నారు.